తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

జీతాల కోసం ద్రవిడ వర్సిటీ ఉద్యోగుల బైఠాయింపు

- అధికారులు ఇచ్చిన గడువు ముగిసినా అందని వేతనాలు !!

కుప్పం, మార్చి 15 ప్రభాతవార్త : ద్రవిడ వర్సిటీలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు శుక్రవారం వర్సిటీలోని పరిపాలన భవనంలో బైఠాయించి నిరసన తెలిపారు. గత ఎనిమిది నెలలుగా వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. ఈనెల 1న వేతనాల కోసం వర్సిటీ బంద్ చేపట్టిన విషయం విదితమే. ఈ సందర్భంగా పదిహేను రోజుల్లోగా వేతనాలు అందిస్తామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. అయితే వేతనాలు అందకపోగా సుమారు రెండువందలమంది తాత్కాలిక ఉద్యోగులు పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ పేషీల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. వర్సిటీ యాజ మాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. వేతనాలు అందేదాకా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని స్పష్టం చేశారు.

పరిపాలన భవనంలో బైఠాయించిన తాత్కాలిక ఉద్యోగులు

వి.సి.ని కలసిన తెదేపా నేతలు : ద్రవిడ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులకు వేత నాలు నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. చెల్లించాలని కుప్పం తెదేపా నాయకులు డా॥ బిఆర్ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, జనసేన నేత డా॥ నరేష్ తదితరులు వర్సిటీ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతిని కోరారు. తాత్కాలిక ఉద్యోగులకు బకా యిలు ఉన్న ఎనిమిదినెలల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయి ంచినా ఇంకా మంజూరు చేయలేదని త్వరలోనే తాత్కిలిక ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తామని ఉపకులపతి తెలిపారు. తాత్కాలిక ఉద్యోగులకు న్యాయం చేయకుంటే తెదేపా, జనసేన తరపున

నయనానందకరం... శంకరుని శయనోత్సవం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏకాంత సేవ ఉత్సవం దృశ్యం

ఏకాంతసేవకు హజరైన భక్తజనం

శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి శయనోత్సవంతో ముగిసాయి. ఈ ఉత్సవానికి స్థానిక భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం నుంచి భక్తుల సేవ లందుకున్న స్వామి అమ్మవార్లకు ఈ ఉత్సవం ఎంతో ప్రాధాన్యతతో కూడు కున్నది. ఆలయంలో ఉమాదేవి సమేత చంద్రశేఖర స్వామి వెలసిన త్రిశూలా నికి.స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పూజలు నిర్వహించారు. అమ్మవారి గర్భగుడి లోని అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో ప్రతిష్టించి స్వామి వారి గర్భగుడి వద్దకు తీసుకెళ్ళారు.అక్కడ స్వామి ఉత్సవ మూర్తిని ఉంచి ఉత్సవంగా పళ్ళియార వద్దకు తీసుకెళ్ళారు.ఈ ఉత్సవం సుమారు రెండు గంటల పాటు సాగింది. స్థానికంగా వివాహం అయిన తరువాత కొత్త జంటకు ఏర్పాటు చేసే శోభనంకు తార్కాణంగా నిర్వహించే ఉత్సవం ఏకాంత సేవ.స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం తరువాత నిర్వహించే సంప్రదాయం ఉత్సవం ఏకాంత సేవ. ఈ సేవకు అమ్మవారి గర్భగుడి సమీపంలో ఉన్న శయనమందిరాన్ని చక్కగా అలంకరించారు.ఈశయనమందిరాన్ని చక్కగా పూలతో ముస్తాబు చేశారు. మందిరాన్ని సువాసనలు వెదజల్లే సుగంధాలు వివిధ రకాల పూల సొభగులతో శోభాయమానంగా తీర్చి దిద్దారు.ఇక్కడ శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.విశేష హారతులిచ్చారు. వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధా నార్చకులు డాక్టర్ స్వామినాథన్, సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వరదా గురుకుల్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.

శయన మందిరం ప్రాధాన్యత:

శ్రీకాళహస్తీశ్వరాలయం వెలసిన అమ్మవారు మహిమాన్వితురాలుగా చెబుతారు. ఇక్కడ అమ్మవారు పరమేశ్వరుని గురించి తపస్సు చేసి జ్ఞానాన్ని పొందారు. కాబట్టి ఈ దివ్యక్షేత్రంలో వెలసిన అమ్మవారు జ్ఞాప్రదాయని అని చెబుతారు. ఇక్కడ పక్కనే శయనమందిరం ఏర్పాటు చేశారు. ఇక్కడ భక్తులు సంతానం కోసం ఊయలలు, వివాహం కోసం గాజులు కడతారు. కార్యక్రమంలో ఆలయా ధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యుడు, ప్రత్యేకాహ్వానితులు,ఆలయ ఇఓ ఎస్‌వి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

సికె బాబుకు ప్రాణహాని జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

- భద్రతా సిబ్బంది ఏర్పాటు చేయకుంటే న్యాయ పోరాటం
- మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సికె బాబుకు ఏదైనాహాని జరిగితే ప్రభుత్వమే బాధ్యత అని సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు అన్నారు. శుక్రవారం ఆమె నివా సంలో విలేకరులతో మాట్లాడుతూ తన భర్త సికె బాబుకు ప్రభుత్వం ప్రస్తుతం వున్న భద్రతాసిబ్బందిని తొలగించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే సికెబాబుకు ప్రభు త్వంప్రస్తుతంకల్పిస్తున్నవ్యక్తిగత భద్రతాసిబ్బందిని ఉపసంహరించుకుందన్నారు. మాజీ ఎమ్మెల్యే సికె బాబు మళ్ళీ రాజకీయాల్లో క్రీయాశీలకం కావడమే ఇందుకు కారణమని ఆమె అన్నారు. సికె బాబుకు ప్రత్యర్థుల నుండి ప్రాణ హాని వుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి ఏదైనా హాని జరిగితే ప్రభు త్వందే బాధ్యతఅని ఆమెఅన్నారు. వాస్తవాలు గ్రహించి ప్రస్తుతం కల్పిస్తున్న భద్ర తను పునరుద్దరించాలనిఆమెఎస్పీ జాషువాను అభ్యర్థించారు. భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయకుంటే న్యాయపోరాటం చేస్తామని సికె లావణ్య పేర్కొన్నారు.

ఎన్నికల శిక్షణకు గైర్హాజరైన... 16 మందిపై సస్పెన్షన్ వేటు

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు-2024 ఎన్నికల నిర్వహణ శిక్షణా కార్యక్రమానికి శుక్రవా రం గైర్హాజరైన 16 మంది పిఓలు, ఎపిఓలపై కలెక్టర్ సగిలి షన్మోహన్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 13, 14వ తేదీల్లో చిత్తూరు జడ్పీ సమావేశభవనం, చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి గైర్హాజరైన పిఓలు, ఎపిఓలు శుక్రవారం జరిగే శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన శిక్షణకు 16 మంది పిఓలు, ఎపిఓలు గైర్హాజరు కావడంతో వారిపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు.

సత్యవేడు 'దేశం'లో తిరుగుబాటు

-టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీచేస్తా : జెడి రాజశేఖర్

ఆయన నివాసంలో కుటుంబసభ్యులతో సత్యవేడు నియోజకవర్గ టిడిపి నేత జెడి

తిరుపతి,మార్చి 15ప్రభాతవార్త: జరగనున్న ఎన్నికలకు సత్యవేడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలో తిరుగుబాటు మొదలైంది. మొన్నటి వరకు టిడిపిని నమ్ముకుని ,కుటుంబాన్ని కాదని పార్టీ కోసం కష్టపడిపనిచేస్తే అధినేత చంద్రబాబు నాయుడు తాజాగా ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలంకు టిక్కెట్ ఇవ్వడాన్ని జెడి రాజశేఖర్ కుటుంబం జీర్ణించుకోలేకపోతోంది. పార్టీలో సభ్యత్వం కూడా లేని ఆదిమూలం గత వైసిపి ఎమ్మెల్యేగా కొనసాగి పార్టీ మారిన వెంటనే అతనికి టిక్కెట్ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అధినేత చంద్రబాబును నోటికి వచ్చినట్లు మాట్లాడిన ఆదిమూలంకు టిక్కెట్ ఎలా ఇస్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు, లోకేష్ ఫోటోలతో తాను రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. టిడిపి ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో సత్యవేడుకు ఆదిమూలంపేరు ప్రకటించడంతో శుక్రవారం తిరుపతి బైరాగిపట్టెడ లోని ఆయన నివాసంలో కుమార్తె మౌనిక ,కుటుంబసభ్యులతో కలసి సత్యవేడు నియోజకవర్గ టిడిపి నేత, మాజీ ఇన్‌ఛార్జి జెడి రాజశేఖర్ మీడియా సమావేశం నిర్వహించారు. తమ కుటుంబానికి జరిగిన అన్యాయంపై తీవ్ర కన్నీటిపర్యంవ మయ్యారు. చంద్రబాబునాయుడును నమ్ముకున్న వాళ్ళను ముంచేస్తారని అని విమర్శించిన ఆదిమూలంకుటిక్కెట్ ఇవ్వడం దారుణమన్నారు. పార్టీ నిర్వహించిన సర్వేల్లో కూడా జెడి రాజశేఖర్‌పేరు ముందువరుసలో ఉందన్నారు. తన భార్య బిడ్డల్ని కూడా పట్టించుకోకుండా కష్టకాలంలో పార్టీకోసం పనిచేశానన్నారు. వైసిపి ఎమ్మెల్యేగా మాపై కేసులు పెట్టి ఆయన వేధించారని ఆవేదన చెందారు. వైపిసి పక్కన పెట్టిన అభ్యర్థికి టిడిపి ఎలా టిక్కెట్ ఇస్తుందన్నారు. నేను ఏం పాపం చేశానని, ఇది ధర్మమా అని నిలదీశారు. ఇసుక,గ్రావెల్ దోపిడీలో దిట్ట అయిన కోనేటిని తీసుకురావడం ఏమిటన్నారు. నియోజకవర్గంలో ఒకశాతం ప్రజలు కూడా ఆయనకు ఓటేయరని ఖరాఖండిగా చెప్పారు. ఆయన ఓటమి వందశాతం నిజమన్నారు. మేం పార్టీకి ఏమి అన్యాయం చేశామని, తప్పుచేశామని,మాకు టిక్కెట్ ఇవ్వకపోవడానికి కారణమేమిని ప్రశ్నించారు. రెబల్ అభ్యర్థిగా పోటీచేసి గెలవడం ఖాయమని జెడి కుటుంబం విశ్వాసం వ్యక్తం చేసింది.

గ్రూప్-1 పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

- రేపటి పరీక్షలకు 2,517 మంది అభ్యర్థులు - సందేహాల నివృత్తి కోసం 94910 77356 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ - జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య

గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ బి.పుల్లయ్య

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: జిల్లాలో ఆదివారం ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలు మూడు కేంద్రాల్లో జరుగనున్నాయని పరీక్షలు పక్కా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య తెలిపారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం డిఆర్ఓ పుల్లయ్య తన ఛాంబర్‌లో సి-సెక్షన్ సూపరిటెండెంట్ గుణశేఖర్‌రెడ్డి, ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ అమ్మాజీ, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మీలతో కలిసి వైద్య, ఎపిఎస్‌ఆర్టీసీ, పోలీస్ అధికారులతో సమన్వయక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ చిత్తూరులోని మూడు పరీక్షా కేంద్రాల్లో 2,517 మంది అభ్యర్థులు ఆర్‌విఎస్ నగర్‌లోని ఎస్వీ సెట్,సీతమ్స్ కళాశాల, పివికెఎన్ డిగ్రీ కళాశాలల్లో పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-2 మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేపర్-1 పరీ క్షలకు అభ్యర్థులను ఉదయం 9నుండి 9.45గంటలవరకు, పేపర్-2కు మధ్యా హ్నం 1 నుండి 1.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమ తించడం జరుగుతుందన్నారు. ఒక్క క్షణం ఆలస్యమైనా అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించమన్నారు. అలాగే పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కోసం లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరిటెండెంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సికె కెమెరాల నియంత్రణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో జెఇ దేవప్రకాష్, ఆర్టీసీ డిఎం కృష్ణమూర్తి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్‌విశ్వనాధరెడ్డి,కలెక్టరేట్‌లోని సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

అన్ని శాఖల సహకారంతో ఉత్సవాలు విజయవంతం

-ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో 12 రోజుల పాటు వివిధ శాఖల సహకారం అద్భుతమని ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ధూర్జటి కళాప్రాంగణంలో ఆలయ ఇఓ నాగేశ్వరరావు పర్యవేక్షణలో అంజూరు తారక శ్రీనివాసులు అధ్య క్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సూచనలతో మూడేళ్ళలో ఆలయంలో ఎన్నో అభివృద్ధికార్యక్రమాలు చేపట్టామన్నారు. మాస్టర్‌ప్లాన్‌ను అమలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. చిన్న అవాంతరాలున్నాయని వాటిని పరిష్కరించి అమలుకు చర్యలు తీసుకుంటున్నాయని వివరించారు.మహాశివరాత్రిబ్రహ్మోత్సవాలను విజయ వంతం చేయటంలో ప్రతి శాఖా జవాబుదారితనంతో సహకరించారన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్,ఇఓ ప్రతి శాఖను సత్కరించారు.

పలువురికి అభినందనలు:

ధూర్జటి కళాప్రాంగణంలో శనివారం నిర్వహించిన సన్మాన సభలో దేవస్థానం అధి కారులు, సిబ్బంది, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు, ఎలక్ట్రికల్స్, శానిటరీ, ఇరిగేషన్,ఆర్‌అండ్‌బి, మెడికల్, రెవెన్యూ, మున్సిపాలిటి, అగ్నిమాపక,ఆర్‌డిఓ, సిపిటిఓ, ఎంపిడిఓ, ట్రాఫిక్‌పోలీసు, టెంపుల్‌కాంట్రాక్టర్స్, సెక్యూరిటి, సూపర్‌వైజర్స్, కంటాక్టు సేవకులు,ఉచిత సేవ,భ్రమరాంబ మహిళా ఉచిత సేవా సమితి యాన్, సిసి అండ్ స్కౌట్స్‌లను సత్కరించారు. ఈ సభలో వాసుదేవరెడ్డి, నాగ రాజు, మున్సిపల్‌కమిషనర్ ఎం.రమేష్‌బాబు, రవికాంత్,శ్రీనివాసులు, నాదముని, డివైయస్‌పి ఉమా మహేశ్వరరెడ్డి, ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి,వన్‌టౌన్ సిఐ నరసింహా రావు, టుటౌన్ సిఐ రారాజు, ట్రాఫిక్ ఎఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు,ఏర్పాట్లను ఆలయాధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి, ఏకాంబర్,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్,లోకేష్‌రెడ్డి, సూపరిం టెండెంట్‌లు శ్రీహరి,విజయసారధి, నాగభూషణం యాదవ్, ఇన్స్పెక్టర్లు సుద ర్శనం నాయుడు, హరియాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి ఇఇ నూకర త్నం,డిఇఇ శ్రీనివాసులురెడ్డి,ఎఇఇ కిషోర్ కుమార్, శోభారాణి, రాజేశ్వరి,ప్రతాప్, వేణు,సూపరింటెండెంట్‌లు శ్రీహరి, పిఆర్ఓ రవి,నాగభూషణం నాయక్ ఇఓ సిసి హరికృష్ణ స్థపతికుమార్ పారిశుద్యం ఇన్స్పెక్టర్ కుమార్‌రాజు పట్టణ ప్రముఖులు కొండూరు నరసింహులు, పోలూరు హరినాయుడు, భాస్కర్ ముదిరాజ్, పాల మంగళం రవి, కంఠా ఉదయ్, గోపిగౌడ్, అలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

జగనన్న పేదల పక్షపాతి

పత్రాల పంపిణీలో మేయర్ డాక్టర్ శిరీష

లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న నగర మేయర్

తిరుపతి కార్పొరేషన్, మార్చి 15 ప్రభాతవార్త : పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషఅన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 27 డివిజన్ వార్డుసచివాలయంలో శుక్రవారం తిరుపతి నగరమేయర్ డాక్టర్ శిరీష పాల్గొని లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేసారు. మేయర్ మాట్లాడుతూ జగనన్న పేదల పక్షపాతి అని పేద మహిళలు సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలియజేసారు. ఒక్క తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 26 వేల మందికి ఇవ్వడం జరిగిందని అలాగే 27 డివిజన్‌పరిధిలో 202 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల అంద జేయడం జరిగిందన్నారు. జగనన్న లే అవుట్‌లో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వ హక్కులు కల్పించడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం హయాంలో అందించిన ఇంటి స్థలాలకు లబ్ధిదారులకు పేరున రిజిస్ట్రేషన్ చేసిన దాఖాలాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు తులసి యాదవ్, భరణి యాదవ్, చింతారమేష్, గీతయాదవ్, మునిశేఖర్, గజేంద్ర, నాగేశ్వర రావు, వార్డు సచివా లయం సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, ఉషారాణి, రేవతి, నిరంజన్, గాయత్రి, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- స్పెషల్ పార్టీ సిబ్బంది దర్బార్‌లో ఎస్పీ జాషువా

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల సమర్థ నిర్వహణకు జిల్లా సాయుధ బలగాలు సర్వం సిద్ధంగా వుండాలని ఎస్పీ జాషువా పిలుపునిచ్చారు. జిల్లా సాయుధదళ కార్యాలయంలో శుక్రవారం ఆయన పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా స్పెషల్‌పార్టీ పోలీసులతో దర్బార్ నిర్వహించారు. ఈ దర్బార్‌లో ఎస్పీ జాషువా మాట్లా డుతూ స్పెషల్ పార్టీ సిబ్బంది ప్రత్యేకమైనదని, వారి ఉద్యోగ నిర్వహణ సైతం ప్రత్యేకంగా వుండాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా వుండాలని వారికి ఎస్పీ దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల సమయంలో స్పెషల్ పార్టీ పోలీసుల సేవలను అన్ని రకాలుగా వినియోగించు కొంటామని, దీని కోసం శనివారం నుండి ప్రతి రోజు ఉదయం స్పెషల్ పార్టీ పోలీసులకు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఏఆర్ఎఎస్పీ జి. నాగేశ్వరరావు, అడ్మిన్ ఆర్ఐ నీలకంఠే శ్వరరెడ్డి, ఎంటిఓ ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్... ఆపైనే పోలింగ్

- రాజకీయ పార్టీలతో మాక్ పోలింగ్
- పోలింగ్ కేంద్రాల్లోని మరణాయుధాలు, ద్రవ పదర్థాలు, మీడియాకు నో ఎంట్రీ - జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

పిఓల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారికి శిక్షణ ఇస్తున్న జెసి

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు-2024ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించ డానికి అధి కారులు, సిబ్బంది కలసికట్టుగా విధులు నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. జడ్పీ సమావేశభవనంలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా పిఓలు, ఎపిఓలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంకు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు హాజరై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్ రోజున పిఓలు విధులు నిర్వర్తించాలని, పిఓలు హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదవి అర్థం చేసుకొంటే ఎన్నికల విధులను సులభంగా నిర్వర్తించవచ్చునన్నారు. ఉదయం 5 గంటలకల్లా మాక్ పోలింగ్‌ను రాజకీయ పార్టీల ఏజెంట్లతో 50 ఓట్లు మాత్రమే వేయించాలన్నారు. మాక్ పోలింగ్ చేపట్ట కుండా ఎట్టి పరిస్థితుల్లోను పోలింగ్ ప్రారంభించకూడదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి ద్రవ పదార్థాలు, మరణా యుధాలు, మీడియాను అనుమతించకూడదన్నారు. పిఓ డైరీని ఎప్పటికప్పుడుపూర్తి చేయాలని, 17(సి) నిరాజకీయ పార్టీల ఏజెంట్లకు అందించాలని, ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులందరు ఆయా నియోజకవర్గాలకు సంబంధించి డ్రాప్ బాక్స్‌ల్లో పోస్టల్ బ్యాలెట్‌ను వేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ సౌదర్‌రాజన్, ఉమ మహేశ్వరరెడ్డి, మాధవయ్యలు ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఎపిఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసీ కార్పొరేషన్ ఇడి శ్రీదేవి, డిప్యుటీకలెక్టర్ శివయ్య, పిఓలు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

ఎస్ఆర్‌పురం, మార్చి 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని గంగమ్మగుడి జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి పైనేని మురళి పరీక్షకిట్లను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో విద్యార్థులందరు ఉత్తీర్ణత సాధించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ అరుణాచలంరెడ్డి, స్థానిక నాయకులు దామోదర్ నాయుడు, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాన్యులకు మెరుగైన వైద్యమే లక్ష్యం

భాకరాపేట,మార్చి15ప్రభాతవార్త సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ తెలిపారు. శుక్రవారంచిన్నగొట్టిగల్లు సామాజికఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి సంఘం సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ యుగంధర్‌రెడ్డి, వైద్యులు షీలా బాను,పుష్ప,అభివృద్ధికమిటీసభ్యులుఅక్బర్‌ఖాన్,ఆదినారాయణ,సుబ్రమణ్యం, సర్పంచ్ మనోహం్ యూడీ సీగిరిశ్రీనివాస్‌పాల్గొన్నారు.

డిజైన్ థింకింగ్‌తో సరికొత్త ఆవిష్కరణలు సాధ్యం

కుప్పం, మార్చి 15 ప్రభాతవార్త డిజైన్ థింకింగ్ ద్వారా విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలు రూపొందించవచ్చని బెంగళూరు డిబిఐటి కాలేజ్ ప్రొఫెసర్ డా॥ అనసూయ అన్నారు. కుప్పం ఇంజ నీరింగ్ కాలేజ్‌లో శుక్రవారం డిజైన్ థింకింగ్‌పై జరిగిన సదస్సులో ఆమెపాల్గొనిప్రసంగించారు.ప్రిన్సిపాల్‌డా॥ సుధాకర్ బాబు,హెచ్ఒడిడా॥ లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డెరలకు చంద్రబాబు అన్యాయం

– వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న

కుప్పంరూరల్, మార్చి 15 ప్రభాతవార్త

పుట్టపర్తి జిల్లాలో వడ్డెర కులస్తులకు ఎమ్మెల్యే సీటు ఇస్తానని చెప్పి తెదేపా అది. నేత చంద్రబాబునాయుడు అన్యాయం చేశారని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు లక్షల మంది వడ్డెరలు ఉన్న అనంతపురం, పుట్టపర్తి జిల్లాల్లో వడ్డెరల చేత ఖర్చు పెట్టించి చివరకు సీటును ఇతరులకు కేటాయించడం దారుణమన్నారు. వడ్డెరకులస్తులకు గుర్తించి ఇచ్చింది సిఎం జగన్మోహన్‌రెడ్డినేనన్నారు. కుప్పంలో వడ్డెర కులస్తుల కమ్యూనిటీ భవనానికి 88సెంట్ల స్థలం, 3కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు.వడ్డెర సంఘ నేతలుబాలకృష్ణ, రాజ్‌కుమార్, వీరభద్ర, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట సభను విజయవంతం చేయాలి

కుప్పం, మార్చి 15 ప్రభాతవార్త ఈనెల 17న చిలకలూరి పేటలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీల కూట మి సభను విజయవంతం చేయాలని కుప్పం బిజెపి కన్వీనర్ శివశంకర్ కోరారు. ఈ సభకు ప్రధాని న రేంద్రమోడీ,తెదేపాఅధినేతచంద్రబాబునాయుడు,జనసేనానిపవన్‌కళ్యాణ్‌హాజరవుతారన్నారు.

చంద్రబాబు సిఎం కావాలని మసీదులో ప్రార్థనలు

కుప్పంరూరల్, మార్చి 15 ప్రభాతవార్త తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మరలా సిఎం కావాలని కోరుతూ స్థానిక ఎన్టీఆర్ కాలనీ మసీదులో తెదేపా నేతలు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేప ట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది చంద్రబాబేనన్నారు. కార్యక్రమంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, రాష్ట్ర నేత గోపీనాథ్, మైనార్టీ నేతలు జాకీర్, సర్దార్, అన్సర్, గనిఉల్లా, మునాఫ్, రఫీ, అప్పు పాల్గొన్నారు.

వైకాపా.. తెదేపా నేతల విస్తృత ప్రచారాలు

శాంతిపురం/ రామకుప్పం, మార్చి 15 ప్రభాతవార్త శాంతిపురం, రామకుప్పం మండలాల్లో వైకాపా, తెదే పా నేతలు విస్తృత ప్రచారాలు నిర్వహించారు. శుక్రవా రం శాంతిపురం మండలం సొన్నేగానిపల్లిలో ఎమ్మెల్సీ భరత్ ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో జడ్పీ టిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, దండపాణి, ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. అలాగే తుమ్మిశి పంచాయతీ, అబకల దొడ్డి పంచాయతీ కోతిగుట్టపల్లిలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, పార్టీ విస్తరణ కమిటీ సభ్యుడు కె.కన్నన్‌లు విస్తృత ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, సుగుణమ్మ, శేఖర్ పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ సీనియర్ నేత ప్రకాష్‌స్వామి ఈసందర్భంగా తెదేపాలో చేరారు. రామకుప్పం మండలం ముద్దనపల్లి, బైపరెడ్లపల్లి, బగళనత్తం పంచాయతీల్లో తెదేపా, వైకాపా నేతలు ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో ఎంపిపి సుబ్రమణ్యం, సర్పంచ్ ఆనంద్, కేశవరెడ్డి, నారాయణ స్వామి, దేశం నేతలు ఆనందరెడ్డి, మునస్వామి, ఆంజనేయరెడ్డి, నరసింహులు, మనోహర్ పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం జగన్

తవణంపల్లె, మార్చి 15 ప్రభాతవార్త:

మహిళా పక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని పూతలపట్టు వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎపీడీఓ కార్యాలయం ఆవరణలో 5,183 మంది మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం కింద 5.97 కోట్లు రూపాయల మెగా చెక్‌ను సునీల్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం రవి, మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, మండల వైకాపా నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, పట ్నం బాబురెడ్డి, అరగొండ కిషోర్ కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, రవిరెడ్డిలతో పాటు పలువురు నాయకులు, వెలుగు సీసీలు, సంఘమిత్రలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరింత సమర్థవంతంగా విధులు

– మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త:

శక్షణా తరగతులనుసద్వినియోగం చేసుకొని క్షేత్ర స్థాయిలో మరింత సమర్థ వంతంగా విధులు నిర్వర్తిం చాలనిమున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపు నిచ్చారు. ఆల్ఇండియా ఇన్స్‌ట్యూట్ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెం ట్(ఎఐ ఐఎల్ ఎస్‌జి) ఆధ్వర్యంలో శుక్ర వారం స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్-2.0లో స్వచ్ఛత మార్గదర్శక్ ప్రొగ్రాంశిక్షణను కమీషనర్ డాక్టర్ జె.అరుణ ప్రారంభించారు. ఇన్‌ఛార్జీఎంహెచ్ఓ చిన్నయ్య, ఎఐఐఎల్‌ఎస్‌జి ప్రతినిధులు కేత్నఅతుల్, సి.రాజ ేష్,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకనాథం, నరసింహ, వార్డు పర్యా వరణ, పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

మళ్ళీ తెలుగుదేశంలోకి ఇందిరమ్మ

పాలసముద్రం, మార్చి 15 ప్రభాతవార్త:

పాలసముద్రం మాజీ ఎంపిపిఇందిరమ్మ మరోసారి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. తెలుగు దేశం అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ఇందిరమ్మను పార్టీలోకి ఆహ్వానించారు. జిడినెల్లూరు తెలుగుదేశం నాయకులతో ఇందిరమ్మ శనివారం విజయవాడలో పార్టీ అధినేత చంద్రబా బునాయుడును కలిశారు.నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రాజేంద్రన్, గంగమనేనిజయశంకర్ నాయుడు,బాబునాయుడు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, వినోద్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి

గుడిపాల, మార్చి 15 ప్రభాతవార్త:

తెలుగుదేశం ఆధ్వర్యంలోనే రాష్ట్రాభివృద్ధిసాధ్యమని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు వైవి రాజేశ్వరీ, చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురుజాల జగన్మో హన్‌నాయుడు సతీమణి ప్రతిమలు అన్నారు.శుక్రవారం మాజీ జడ్పీటిసీ సుమతి మురళీ,పార్టీఅధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు లఆధ్వర్యం లో వెప్పాలమానుచేను, బండపల్లి, గుడిపాల,మెగరాలపల్లితదితర పంచాయతీల్లో వైవి రాజేశ్వరీ, ప్రతి మలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఎన్నికలు పక్కా నిర్వహణకు సహకారం

గుడిపాల, మార్చి 15 ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికలు పక్కాగా నిర్వహించి పూర్తి చేయడానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకాంమం దించాలని తహసిల్దారు విజయలక్ష్మీ కోరారు. తహసిల్దారు కార్యాలయంలో శుక్రవారం ఆమెతో పాటు ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోడ్ ఆఫ్ కండక్ట్‌పై సమావేశం నిర్వహించారు. వైకాపా, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి బాబు గ్యారెంటీ - అమరనాథరెడ్డి

పెద్దపంజాణి,మార్చి 15,ప్రభాతవార్త: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా నేటి యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు రావా లన్నా అది చంద్రబా బు నాయుడుతోనే సాధ్యమని మాజీ మంత్రి అమర నాథరెడ్డి తెలిపారు.రాయలపేట పంచాయితీ పరిధిలోని చెన్నారెడ్డిపల్లె, రాయలపేటలలో ఆయన ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోపరిశ్రమలు వస్తే రాష్ట్రలో ఉపాధి,ఆధాయం పెరుగు తుందన్నారు. అనంతరంఆయన సమక్షంలో మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్,శివ, కిట్టప్ప,నాగేష్,లక్ష్మిపతి, గొదమాకుల పల్లెకు చెందిన శంకర్‌రెడ్డి,సొలంపల్లెకు చెందిన శివ,హరి,శంకర,మహేంద్రలతో పాటు పలువురు టిడిపిలో చేరడం జరిగింది.ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆనంద్,ప్రధాన కార్యదర్శి చలపతి,తెలుగు యువత అధ్యక్షులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

నిర్భయంగా ఓటెయ్యండి | కేంద్రబలగాల కవాతు

చౌడేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త

ఓటనేది రాజ్యాంగం కల్పించిన హక్కు నిర్భయంగా ఓటెయ్యండంటూ కేంద్ర బలగాలు ప్రజలకు భరోసాఇచ్చారు.శుక్రవారం పుంగనూరు రూరల్‌సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పట్టణంతోపాటు మండలంలో కవాతు చేసారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు.ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, ఎస్ఎస్‌బి ఫోర్స్ పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు

చిత్తూరురూరల్, మార్చి 15 ప్రభాతవార్త:

స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిసత్రంలో శుక్ర వారం వనితక్లబ్ ఆధ్వర్యం లో సభ్యులకు ప్రభుత్వా సు పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఆఫ్రీన్‌చే అవగాహన సదస్సు ఏర్పాటుచేసారు.

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

చిత్తూరు నగర కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు మహిళాదినోత్సవంను పుర స్కరించుకొని వనిత క్లబ్ సభ్యులు చీరలు, స్వీట్స్,పళ్ళు పంచిపెట్టారు. ఈ కా ర్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ వాణిరమేష్, అధ్యక్షురాలు లీలాకుమారి, సెక్రటరీ లలిత,ట్రెజరర్‌కుసుమ తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో సీనియర్ జర్నలిస్ట్ మృతి

చిత్తూరురూరల్, మార్చి 15 ప్రభాతవార్త:

చిత్తూరుకు చెందిన సీనియర్ పాత్రికేయులు వెంకటరత్నం గుండెపోటులోమృతి చెందారు. ఆయన వివిధ పత్రికల్లో రిపోర్టర్‌గా పనిచేసిన ఆయన మృతి పట్ల పలువురు పాత్రికేయులు సంతాపం తెలిపారు.

ఆసరా చెక్కుల పంపిణీ

భాకరాపేట మార్చి15ప్రభాతవార్త

చిన్నగొట్టిగల్లులో శుక్రవారం ఆసరాచెక్కులను తుడావైర్మెన్ చెవిరెడ్డి మో హిత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆసరా పథకం తో అక్కచెల్లెమ్మల భవిష్యత్తు మారిందన్నారు .కార్యక్ర మంలో ఎంపీపీ యుగందర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ సహదేవరెడ్డి,జడ్పీటీసీ స్వరూపమహేందర్‌రెడ్డి, సర్పంచి మ నోహర్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, మైనారిటీ సెల్ కార్యదర్శి ఇర్షాద్, బావాజాన్, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం ద్వారా 1.05 లక్షలు ఆదాయం

తవణంపల్లె, మార్చి 15 ప్రభాతవార్త:

అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి వారిదేవస్థానంలో 2024-25 ఆర్థిక సంవ త్సరానికి వివిధ లీజు హక్కుల కోసం శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటల ద్వారా 1.05 లక్షల రూపాయలు ఆదా యం లభించినట్లు ఆలయ ఛైర్మన్ పి.సురే ంద్రరెడ్డి, ఈఓ హనుమంతరావులు తెలిపారు. శుక్రవారం దేవస్థానం వద్ద వివిధలీజు హక్కుల కోసం బహిరంగ వేలం పాటలను నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం వద్ద క్యాంటీన్ నిర్వహణ లీజు హక్కు ద్వారా 90 వేల రూపాయలు, పాదరక్షలు భద్రపరచ కునే లీజుహక్కు ద్వారా 15,500 రూపాయలు ఆదా యంగా వచ్చినట్లు తెలిపారు. ఈవేలం పాటలలో పలమనేరుగ్రామప్‌టెంపుల్స్ ఈఓ కమలాకర్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్‌పర్సన్‌గా కాణిపాకం ధనలక్ష్మి

కాణిపాకం, మార్చి 15 ప్రభాతవార్త:

జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్‌పర్సన్‌గా కాణిపాకం ధనలక్ష్మిని నియమిస్తూ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు సాకే శంకర్ ఉత్వర్వులు జారీ చేశారు. తనకు ఈపదవి రావడానికి సహకరించిన ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి, సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాకే శంకర్, డీసీసీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, పీసీసీ డెలిగేట్ మెంబర్ ఏ.పరదేశిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా శ్రీ సుబ్రమణ్యస్వామి కళ్యాణోత్సవం

రామకుప్పం, మార్చి 15 ప్రభాతవార్త స్థానిక శ్రీ వళ్ళీదేవసేన సుబ్రమణ్యస్వామి వారి కళ్యాణోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కర్ణాటకలోని తుంగలకుప్పంకు చెందిన భక్తుల అధ్వ ర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం జరిగింది. ఈసందర్భంగా స్వామి, అమ్మ వార్లను విశేషంగా అలంకరించారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

జగన్‌తోనే అభివృద్ధి : కిలివేటి

నాయుడుపేట టౌన్ మార్చి 15 ప్రభాతవార్త ;

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సా ధ్య మౌతుందని సూ ళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటిసంజీవయ్య తెలి పారు. శుక్రవారం ఆయన నాయు డు పేట వైసిపి కార్యాలయంలో ముఖ్య మంత్రిసహాయనిధి చెక్కు లనుఅందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 65మందికిగాను 52లక్షల రూపాయలు మంజూరు చేశా రన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్టి చేర్మేన్ కఠకందీపిక,ఎంపిపికురుగొండధనలక్ష్మి, కామిరెడ్డి రాజా రెడ్డి, తదితరవైసిపినాయకులు,కౌన్సిలర్లుపాల్గొన్నారు.

సమ్మె కాలానికి జీతమివ్వండి : సిఐటియు

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకపోవడంతో శుక్రవారం గూడూరు ఆర్డిఓ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులునిరసన తెలిపారు.మున్సిపల్ వర్కర్స్ అండ్‌ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికనాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలో సమ్మెకాలం జీతం ఇస్తున్నా గూడూరు మున్సి పాలిటీలో కమిషనర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం గౌరవ అధ్యక్షులు జోగిశివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు, బివి రమణయ్య, ఎస్. సురేష్, ఆర్. శ్రీనివాసులు, కెవిపిఎస్ ప్రసాద్, మున్సిపల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. రమేష్, దారా కోటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు బి. మురళి, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

మీ బిడ్డగా ఆశీర్వదించండి : మేరగ మురళి

చిల్లకూరు, మార్చి 15, ప్రభాతవార్త

మీ ఇంటి బిడ్డగా రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మేరగ మురళి అన్నారు. శుక్రవారం చిల్లకూ రు మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న చేయూత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళుగా ఒక్కో మహిళకు 75 వేల రూపాయిలు జగనన్న చేయూత అందిందన్నారు.తరువాత జగనన్న చేయూత చెక్కులుపంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఓడూరు యమునమ్మ, ఎంపిడిఓ భానుమూర్తి, సర్పంచులుచిట్టేటినారాయణ, ఓడూరు శారద, గిద్దలూరు సుమలత, నాయకులు కట్ట రవీందర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, ఎలాంటి సనత్ కుమార్ రెడ్డి, నక్క రాజేష్, మల్లి శ్రీనివాసులు, వెలుగు సిబ్బంది చంద్రబాబు, గున్నయ్య పాల్గొన్నారు.

గూడూరుకు రెండు పూటలా నీరందిస్తాం

గూడూరు సమీపంలో ఏర్పాటైన విందూరు వాటర్‌వర్క్స్‌ను శుక్రవారం ఎమ్మె ల్సీ మేరగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సిఈసి సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పరిశీలించారు. వాటర్ వర్క్స్‌లో పలు బోర్లు పనిచేయకపోవడాన్ని వారు గుర్తించారు. పట్టణ ప్రజలకురెండుపూటలాతాగునీటినిసరఫరా చేయాలంటే అన్ని బోర్లు పనిచేసేలా చొరవ తీసుకోవాలన్నారు.

రూ. 5,48,75,000 మహిళలకు చేయూత

వాకాడు: వైఎస్ఆర్ చేయూత ద్వారా 2932 మంది మహిళలకు 5 కోట్ల 48 లక్షల 75 వేల రూపాయి లు అందించామని గూడూరు వైకాపా ఇన్‌ఛార్జి మేరిగ మురళీధర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వాకాడు, చిట్టమూరుమండలాల నుండి చేయూత మహిళలకు సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు అజిత్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, చిప్పల వెంకటయ్య, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ నాగభూషణమ్మ, కామిరెడ్డి కస్తూర్ రెడ్డి, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎంఆర్‌సి రెడ్డి

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

స్థానిక సనత్‌నగర్‌లోని ఎమ్మెల్సీ మేరిగ మురళి నివాసంలో వైకాపా ముఖ్య నేతలతో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఎంఆర్‌సి రెడ్డి సమావేశమయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌తో పాటు స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, సిఈసిసభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నాయకులు చేవూరి విజ యమోహన్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, నాశిన నాగులు తదితరులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌సి రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కలసికట్టుగా అభ్యర్థి కోసం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలోనాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తినివిజయకుమార్, మహేంద్ర రెడ్డి, కోదండరామయ్య, జమళ్ళ వాసు, సురేష్ రెడ్డి, ముని, సాయి, హాషిం, అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నగదు చెల్లిస్తామన్నా బస్సులు ఇవ్వరా : పాశిం

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే బిజేపి,తెలుగుదేశం, జనసేన బహిరంగ సభకునిబంధనల మేరకు డబ్బులు చెల్లిస్తామని చెప్పినా ఆర్టీసి అధికారులు బస్సులు కేటాయించకపోవడం దారుణమనిగూడూరు తెలుగుదేశం అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను తరలించడానికి ఆర్టీసీ అధి కారులను బస్సులు కేటాయించమని కోరగా ఇంతవరకు కేటాయించలేదని వైసిపి సిద్ధం సభకు భారీగా ఆర్టీసీ బస్సులు పంపారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో నాయకులు శీలంకిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,పులిమిశ్రీనివాసులు, రహీం, శివ కుమార్, ఇజ్రాయిల్, రవీందర్ రెడ్డి, నరసింహులు నాయుడు, గాయం రమణయ్య, సునీల్, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులూ ప్రజలకు అందుబాటులో వుండండి

వాకాడు, మార్చి 15, ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండిపనిచేయాలని వాకాడు సొసైటీ చైర్మన్ కొడవ లూరు దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కొడవలూరు అనసూయమ్మ ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోసంతృప్తి పరంగానే పనులు చేపట్టామన్నారు. ఈ నెలాఖరులో పదవీవిరమణ చేస్తున్న ఎంపిడిఓ గోపినాథ్ సేవలు అన్ని రంగాలలోమండలంలోప్రథమస్థానంలో నిలిపారన్నారు. ఈకార్యక్రమం లో సర్పంచుల సంఘంఅధ్యక్షులు, సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, పుల్లమ్మ, బండి వెంకటరత్నమ్మ, ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఏఎంసి చైర్ పర్సన్ నాగభూషణం, బుదనం వెంకటరత్నం, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేంద్ర, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూచనలు, సలహాలకు అందుబాటులో ఉంటా..

ఈ నెల 31 పదవీ విరమణ చేస్తున్న వాకాడు ఎంపిడిఓ తోట గోపినాథ్ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు ఇస్తానని తెలిపారు.తన 42 సంవత్సరాలు సర్వీస్‌లో తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమాలపై అవగాహన

వాకాడు, మార్చి 15, ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై తహశీల్దార్ ఎస్వీ నరసింహారావు సిబ్బందికి అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ శక్తి భవనంలో మండల సిబ్బందితో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపినాథ్, సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ సందీప్, మండల పరషత్ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడుకుంటాం : బిజేపి

వెంకటగిరి టౌన్, మార్చి 15, ప్రభాతవార్త

కోట్లాది రూపాయల ప్రభుత్వభూమిని కాపాడుకుంటామని బిజేపి జిల్లా ఉపా ధ్యక్షులు టిటి మణి తెలిపారు. పట్టణంలోని సర్వే నంబర్ 227లోని 48 సెంట్లు భూమిని కొందరు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ భూమిని న్యాయపరంగా కోర్టుకు వెళ్లి కాపాడుకుంటామని చెప్పారు.ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తుంటే ఎవరూ పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. సమావేశంలో జనసేన నాయకులు కృష్ణయ్య, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

##

20న హుండీల లెక్కింపు

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరునికి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమ ర్పించినకానుకలనుఈ నెల 20న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహ ణాధికారి నాగేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రికి విశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారు హుండీల్లో సమర్పించినకానుకలను ఈ నెల 20 లెక్కించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.

తెలుగుదేశంలోనే మైనార్టీలకు ప్రత్యేక గుర్తింపు -బొజ్జలసుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో అణచివేతకు గురవుతున్న మైనార్టీవర్గాలను ఆదరించి, వారికి మెరు గైన జీవితాన్నిచ్చే బాధ్యతనుతాను తీసుకుంటానని తెలుగుదేశం అభ్యర్థి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసే ముస్లింల ఆశీర్వాదాలు తీసుకోవడానికి శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పూసలవీధిలోనియూసఫ్‌మజిద్‌వద్దకువచ్చినసుధీర్‌రెడ్డికి సాంప్రదాయ చౌకమ్ ను అలంకరించారు. 18నవార్డుమాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదితమోరే ఆధ్వ ర్యం లో ముస్లింలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరథాచారి,బిసివిభాగంరాష్ట్రకార్యనిర్వాహకకార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, నాగమల్లిదుర్గాప్రసాద్, వన్నెకులక్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నలర్‌రవి, సాంస్కృతికవిభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమ ళ్ళూరుబుజ్జి, పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డివి.నారాయణ, మాజీ ఛైర్మన్ షేక్‌ఖాదర్‌బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు షేక్ నూర్‌మహ్మద్, షేక్.రియాజ్, షేక్.జిలానీ, షేక్. షబీనా, మునిరాజయాదవ్, కోటచంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

శ్రీకాళహస్తి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త

ముచ్చివోలు గ్రామసచివాలయ భవనాన్ని రైతుభరోసా కేంద్ర భవనాన్ని శుక్రవారంశాసనసభ్యుడు సతీమణి శ్రీవాణిరెడ్డి సచివాలయ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో ఎన్నో అభివృద్ధి పథ కాలతో సుఖసం తోషాలతో వర్ధిలారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు వయ్యా ల.కృష్ణారెడ్డి,సర్పంచ్ విజయ్‌లక్ష్మినర్సిం హారెడ్డి,ఎంపిపి చెంగల్రాయు లు,వైస్‌ఎంపిపి భానుమూర్తి, వయ్యాలమనోహర్‌రెడ్డి, శ్రీనివాసు లరెడ్డి,గురునాథం,డివిరమణ,సురేంద్రయాదవ్‌పాల్గొన్నారు.

చంద్రప్రభవాహనంలో స్వామి వారి దర్శనం

శ్రీకాళహస్తిరూరల్,మార్చి 15 ప్రభాతవార్త

మండలపరిధలోని తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం చంద్రప్రభవాహనంలో కృష్ణావతారంలో స్వామి అమ్మవార్లు దర్శన మిచ్చారు.టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో చుట్టుపక్కల గ్రామాలనుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు.ఉత్సవాలను డివైఇఓ దేవేంద్రబాబు,టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌రెడ్డి అర్చకులు రమణస్వామి, గోపి,కృష్ణస్వామి,జయల సారధ్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.

సైనిక్ ప్రవేశపరీక్షలో విద్యార్థికి జాతీయస్థాయి ర్యాంకు

శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఇటీవల విడుదలైన సైనిక్-2024 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తొలిప్రయత్నంలోనే ఉత్తమ ర్యాంకు సాధించిన ఎస్‌వి సైనిక్ అకాడమీ విద్యార్థి షేక్.మొహ్మద్ అయాన్(274/300) మార్కులు సాధించి దేశ స్థాయిలో 377వ ర్యాంకు మరియు రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు తిరుపతి జిల్లా స్థాయిలో రెండోర్యాంకు సాధించాడు. పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ రహమత్, షేక్ అహ్మద్‌బాషల కుమారుడు పట్టణంలోని దస్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్నాడు. ఈసందర్భంగా సైనిక్ పరీక్షలకు శిక్షణ తీసుకున్న అకాడమీతో సభ్యులతో పాటు పలువురు కుటుంబసభ్యులు, విద్యార్థులు అభినందించారు.

శ్రీకాళహస్తిలో కేంద్రబలగాల కవాతు

శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నన నేపథ్యంలో పోలీసులతో పాటు శుక్రవారం కేంద్రపోలీసు బలగాల సిబ్బంది సాయిధబలగాలు సిబ్బంది కవాతు నిర్వ హించారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పలువురు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలోని బూత్ వద్ద కేంద్రబలగాలతో పాటు స్థానిక పోలీసుఅధికారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

-పంటపొలాల్లోకి దూసుకెళ్ళిన కారు

తొట్టంబేడు, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని లింగమనాయుడుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లుతొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. శ్రీకాళహస్తినుంచి విశాఖపట్నంకు వెళ్తున్న కారు ముందు వెళ్తున్న వెళ్తున్న ద్విచక్రవాహాన్ని ఢీకొనడంతో ఇందులో ప్రయాణిస్తున్న లింగమ నాయుడుపల్లి గ్రామానికి చెందిన గంయ్య, శేషాద్రిలు తీవ్రంగా గాయపడ్డారు. కారు అదుపుతప్పి పక్కనేఉన్న పంటపొలాల్లోకి దూసుకెళ్ళింది.విషయం తెలు సుకున్న ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను హుటాహుటిన 108 లో ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

ఆక్టోపస్ దళాల నిఘానీడలో తిరుమల

తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమల కొండపై భద్రతా పరంగా ఆక్టోపస్ మరింత బలోపేతమైంది. ఇప్పటికే ఆలయం పైభాగాన, నాలుగువైపులాఆక్టోపస్, ఏపిఎస్‌పి బలగాలు నిరంతరం ఆయుధాలతో పహరాకాస్తున్నారు. తిరుమలకు వచ్చే భక్తుల రద్దీకి ఆలయంలోపల,ఆలయంపరిసరాల్లో శుక్రవారంరాత్రిఆక్టోపస్‌బలగాలు మొహరించి, భక్తుల భద్రత తోబాటుఆలయ పరిరక్షణ పైమాక్‌డ్రిల్ నిర్వహించారు.

శ్రీవారిసేవలో కలెక్టర్ లక్ష్మీ శా

తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:

తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆయన స్వామివారి ఆశీస్సు లందుకున్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన

తిరుపతి,మార్చి 15ప్రభాతవార్త:

వినియోగదారుల హక్కులు, న్యాయమైన కృత్రిమ మేధస్సు అంశంపై వినియోగ దారుల ఫోరం ఆధ్వర్యం లో సదస్సు జరిగింది. జిల్లా విని యోగదారుల ఫోరం కమిషన్ న్యాయమూర్తి జస్టిస్ ఏ.పార్థసారధి, టిటిడి డిఈఓ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అదికారి రఘువీర్,సహాయ అదికారి రెడ్డిచంద్రిక, జయరాజ్, ఆహార భద్రత రక్షణ అధికారి మద్దిలేటి, తూనికలు కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో మిలాఖత్,ఇఫ్తార్‌లతో తెలుగుదేశం మమేకం

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని శుక్రవారం ప్రచా రాల్లో సుధీర్‌రెడ్డి దూకుడు పెంచారు. శుక్రవారం ఏకంగా ఆయన మసీదుల్లో ముస్లింలను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.ఈ నేపథ్యంలో కొత్తపేటలోని హర హర బావివద్ద ఉన్న జావిద్ సారధ్యంలో బొజ్జల సుధీర్‌రెడ్డికి 'ఇఫ్తార్‌విందు' ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమం హంగామాగా మారింది, అగ్ని మాపకదళ కేంద్రంనుంచి అయ్యలనాడుచెరువువరకు ప్లెక్సీలతో కళ కళ లాడింది. డిజె సౌండ్ సిస్టంను ఏర్పాటు చేసి ఘనస్వాగతం చెప్పారు.ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో తన తండ్రి ముస్లింల అభివృద్ధికి ఎన్నో సేవ లందించారన్నారు. ముఖ్యంగా సామాజికంగా షాదిమహాల్స్, ఈద్‌గాహ్‌లకు కోట్ల రూపాయలువిలువచే సేస్థలాల నుఅందించారన్నారు.

ప్రమాదం అంచున విద్యుత్ తీగలు - పట్టించుకోని అధికారులు

విజయపురం, మార్చి 15 ప్రభాతవార్త:

మండలంలోని కోసలనగరం సమీపంలో రైతుల మామిడి తోపులో వ్యవసాయ మోటార్లు వేసిన విద్యుత్ తీగలు అటు వైపు వెళ్లే రైతులకు తగిలేలా కిందకి ఉన్నాయనిపలువురు రైతులుఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా అక్కడి నరసింహులు రాజు,రామచంద్ర రాజు,పారిజాతం,సుబ్రహ్మణ్యం తదితర రైతుల మామిడి చెట్లు కాలిపోయి నష్టం వాటిల్లిందని వాపోయారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బివికె విద్యార్థులకు సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులు

తిరుపతి క్రీడా, మార్చి 15, ప్రభాతవార్త

స్థానిక బివికె గ్రూప్‌ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు సుచరిండియా ఫౌండేషన్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన సివిరామన్ యంగ్ జీనియస్ అవార్డు లను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో 8వ తరగతి విద్యార్థిని విపి రిధి వర్షిని, 9వ తరగతి జె. సాయి ప్రథమ స్థానం బంగారు పథకాలను, నగదు బహుమతిని సాధించారు. జిల్లా స్థాయిలో ఆనంద్ రెడ్డి, హాసిత్ వెంకటరమణ, నేహశ్రీ, శరవణ, ప్రణీత్,సుజిత్, నాగచైతన్య, ప్రణతి, కేతన్ కార్తిక్, చరణ్ తేజ్, నితీష్,ప్రథమ స్థానాన్ని ఉమర్ ఫరూక్ పూర్ణశంకర్, కార్తిక్, మధుసూధన్ సుజిత్, నాగచైతన్యలు ద్వితియ స్థానాలలో జయకేతనం ఎగురవేశారు. వీరిని పాఠశాల సిఇఓలేఖ్యరెడ్డిఅభినందించారు. వీరికిఏప్రిల్ 4న హైదరాబాదులో బహుమతుల ప్రదానం జరుగనుంది.

డాక్టర్ సిద్ధయ్యకు సతీవియోగం

చంద్రగిరి, మార్చి 15 ప్రభాతవార్త:

స్థానిక కొత్తపేటలోని డాక్టర్ సిద్ధయ్య సతీమణి డాక్టర్ విజయ శుక్రవారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ప్రభుత్వ వైద్యులుగా చంద్రగిరి మండల ప్రజలకు సుధీర్ఘ కాలం పాటు వైద్య సేవలందిస్తూ నిరుపేదల మన్ననలు పొందారు. డాక్టర్ విజయ మృతిపై మండల ప్రజలు, సర్వత్రా విచారం వ్యక్త చేశారు. పలువురు ప్రముఖులు ఆమెకు నివాళులర్పించారు. శనివారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి కుమారుడు డాక్టర్ దీపక్, కోడలు డాక్టర్ నీలిమ, కుమార్తె డాక్టర్ అమూల్య, అల్లుడు డాక్టర్ బాబు రావు వైద్య వృత్తిలో వున్నారు.

చంద్రగిరి గ్రామదేవతకు వెండి బిందె కానుక

చంద్రగిరి, మార్చి 15 ప్రభాతవార్త:

చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మకు శుక్రవారం తిరుపతికి చెందిన కనుమూరి రాజేశ్వరి 529 గ్రాముల వెండి బిందెను కానుకగా ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగాఆలయఈఓపుట్టారామకృష్ణారెడ్డి దాతకు టుంబానికితీర్థప్రసాదాలుఅందజేశారు. మాజీ ఎంపిటి సిసిఎంకేశవులు,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో గ్రామాలు విలసిల్లాలి..!

చంద్రగిరి, మార్చి 15 ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక చింతనతో గ్రామాలు విలసిల్లాలని వైసిపి నాయకురాలు చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలో పలు ఆలయాలకు, మసీదులకు మైక్‌సెట్లువితరణచేశారుమండలపరిధిలోని పనపాకం, కల్‌రోడ్‌పల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, చంద్రగిరిపంచాయతీలలో ఆమె ఆల యాలు, మసీదులకు మైక్ సెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశంలోకి వలసల జోరు

ఏర్పేడు, మార్చి15, ప్రభాతవార్త;

మండలంలోని సీతారాంపేటలో శ్రీకాళహస్తి టిడిపి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంజోరుగా కొనసాగించారు. ఈసందర్భంగా గ్రామం లోని యువత ప్రకాష్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు ఆయనకు స్వాగతం పలికారు. గ్రామంలోని పలువురు యువత పార్టీలో చేరారు. ఈసందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ యువత అనుకుంటే సాధించలేనిదిఏదిఉండదని,తెలుగుదేశంలో యువతకు ప్రథమ స్థానంఉంటుందన్నారు. ఈకార్యక్ర మంలో కుమార్ పవన్, లక్ష్మీనారాయణ, గురుప్రసాద్, దనూష్ సాయి,నాని,పవన్, చైతు, చరణ్,రాహుల్, ప్రతాప్, ముని, సాహిత్, చంద్ర, నవీన్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

ఉపవాస దీక్షను పాటించి,జకాత్‌చెల్లించాలి

హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త

ముస్లింలు రంజాన్‌మాసం ప్రాధాన్యతనుతెలుసుకొని పుణ్యాలను కొల్లగొట్టుకునే మాసంలో అల్లాహ్ ఆదేశాలను పాటఁచాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల సంద ర్భంగా ఆయన రంజాన్ మాసంలో ఆచరించాల్సిన విధి విధానాలను వివ రించారు. 12 నెలల్లోఅల్లాహ్ సరాసరి వరాలిచ్చే మాసం రంజాన్ అన్నారు.ఈ నెలలోనే మనకు దివ్యఖుర్‌ఆన్ అందించారన్నారు. అయితే రంజాన్ మాసంలో ఉపవాసాలను నియమ,నిబంధనలతో పాటించాలన్నారు. మరో అంశం జకాత్ మన సంపాదనలో ఏడాదికి2శాతం నిరుపేదలు,బాధలతో ఇబ్బందులు పడు తున్న బంధువులకు అందించాలని వివరించారు. జకాత్ ఎవరికి ఇవ్వాలి అనే అంశాన్ని సోదాహరణంగా వివరించారు.మనం దేవుని పేరుతో పెట్టే ప్రతి పైసా రూపాయిగా మనకుఅల్లాహ్‌ప్రసాదిస్తారని వివరించారు. సక్రమమైన మార్గంలో మనంజకాత్‌ను వితరణ చేయాలని వివరించారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో గ్రంథాలయానికి ఎంతో కాలంగా సొంత భవనాల్లేని సమస్యను గుర్తించినఎమ్మెల్యే బియ్యపుమధుసూధనరెడ్డిగ్రంథాలయంఏర్పాటుకు పంచా యతీరాజ్ అతిథిగృహం సమీపంలో కొంత స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ అత్యాధునిక సౌకర్యాలతో డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసారు.ఈ భవనాన్ని శుక్రవారం ఆయన సతీమణి బియ్యపు వాణి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఆమెతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి, పట్టణ యువత అధ్యక్షుడు తలపా దామోదర్‌రెడ్డి, తొట్టంబేడు మండల వైస్ ఎంపిపి పెద్దాసరి గెరాటారెడ్డి,సాధన మునస్వామి, రవిగౌడ్, జయకృష్ణారెడ్డి, పసలకృష్ణయ్య,సుధాకర్‌రెడ్డి,నాని,బి.ధనలక్ష్మీ,శ్యామలమ్మ,ప్రమీల,సుమతివైకాపానాయకులుపాల్గొన్నారు.

ఈనెల 18న జాబ్‌మేళా

తొట్టంబేడు, మార్చి 15 ప్రభాతవార్త

ఈనెల 18న వెంకటగిరి శ్రీవిఆర్‌జెసి ఉమెన్స్‌డిగ్రీ కళాశాలలో ఉదయం 9గంల నుంచి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ఇంటర్వూలు నిర్వహిస్తున్నా రని ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని ఇఎంసి క్లస్టర్‌లోఅసెంబ్లింగ్‌ఆపరేటర్స్, ట్రైనీన్,అప్రెంటీస్‌గా అవకాశం ఉందిన ఇందుకు పదోతరగతి నుంచి ఏదైనా డిప్లొమా చదివి ఉండి 19-30 సంవత్సరాల వయస్సువారు హజరు కావాలన్నారు. ఇక నాయుడుపేట సెజ్‌లోని గ్రీన్‌టెక్‌లో సిఎన్‌సి మెకానిక్ మరియు గ్రాడ్యుయేస్ ట్రైనీ ఆపరేటర్ పోస్టులకు ఐటిఐ లేదా ఏదైనాడిగ్రీ,డిప్లొమా,బిటెక్(మెకానికల్)అభ్యర్థులు హజరవ్వచ్చన్నారు. సిఎన్‌సి మెకానిక్ ఆపరేటర్ పోస్టులు ఉన్నాయన్నారు. అభ్యర్థులు 18-35 సంవత్స రాల వయస్సు వారుహజరవ్వచ్చన్నారు. ఇక తిరుపతి, చిత్తూరులోని ముత్తూట్ గ్రూప్ కంపెనీలో జూనియల్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టు ఉందని ఇందుకు డిగ్రీచదివి ఉండడంతో పాటుఆరునెలలు అనుభవం ఉండాలన్నారు. ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకు ఆక్షన్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రొమోటర్ పోస్టులువెంకటగిరి,శ్రీకాళహస్తి,నాయుడుపేట, గూడూరులోని పనిచేసేందుకు ఇంటర్, డిగ్రీ అభ్యర్థులు హజరవచ్చన్నారు. వివరాలకు 9505023016 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నిత్యాన్నప్రసాదానికి రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాదానికి శుక్రవారం తిరు పతికిచెందినఎం. నిర్మల,ఆమెకు మారుడు ఎం.నీహార్‌లుతండ్రి జ్ఞాపకార్థం రూ. లక్ష విరాళం అందించారు .విరా ళాన్ని గురుదక్షి ణామూర్తి ఆలయం వద్ద ధర్మ కర్తల మండలి చైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు ద్వారా ఆలయ ఇఓ నాగే శ్వరరావుకు అందిం చారు.వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు స్వామి అమ్మవార్ల అంత రాలయ దర్శనాలు, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను చైర్మెన్ శ్రీనివాసులు అందించారు.

తిరుపతి డివిజన్

ఆదిమూలంకు తెలుగుదేశం నాయకుల సంఘీభావం

నారాయణవనం, మార్చి 15 ప్రభాతవార్త :

సత్యవేడు తెలుగుదేశం అభ్యర్థిగా సిట్టింగ్‌ఎమ్మెల్యే కోనే టి ఆదిమూలం పేరును ప్రకటించడంతో శుక్రవా రం ఆయనను కలవడానికి నియోజకవర్గంలోని ఏడు మండ లాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు ఆదిమూలంను మంచి మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో నారాయ ణవనం మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎన్ భాస్కరన్, మాజీ ఎంపిపి పి గోవిందస్వామి, నాయకులు కెఎస్ రవి, అచ్చుకట్ల హరి, వేలురెడ్డి, మాణిక్యంరెడ్డి, శంకరయ్య, సుబ్రమ ణ్యం,గోవిం దశెట్టిగాండ్ల,మునిబాబు, శ్రీనివా సులు, సి.వాసుదేవయ్య. దానాపరశురామయ్య, ఎండి బాలసుబ్ర మణ్యం, డిసి శేఖర్, బాలయ్య, కుట్టి రమేష్, రాఘయ్య, పళణి, ఎ గోవిందరాజులు, ఎన్ రమేష్, మురుగేశం,కోనేటిసుధాబాబు, బంగారి, దొరవేలురెడ్డి, మునస్వామిరెడ్డి, ముఖేష్,నాగయ్య, సొరకా యులు,మురళి,పడవేటయ్య రాజగోపాల్, తిరువట్యం చీరాలయ్య, సోనా సురేష్, నాగలాపురం నుంచి ఎస్ఎం సురేష్, మహేష్, పిచ్చాటూరు, కెవిబిపురం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాలెం, సత్యవే డు తదితర మండలాల నుంచి నేతలు తరలివచ్చి మద్దతు పలికారు.

వైసీపీతోనే అతివకు అందలం - మంత్రి రోజా

నగరి, మార్చి 15 ప్రభాతవార్త:

మహిళల అభివృద్ధికి,సంక్షేమానికితమ ప్రభుత్వంఅత్యది కప్రాధా న్యత ఇస్తోందని మంత్రి రోజా అన్నారు. శుక్ర వారంనగరిలోజరిగిన 4వ విడత వైఎస్ఆర్ చేయూ త చెక్కుల పంపిణీలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మా ట్లాడుతూమధ్యవయసుమహిళలకష్టాలుదూరం చేయ డమే చేయూత లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడాఈ పథ కంఅమల్లోలేదన్నారు.నగరిరూరల్ అర్బన్ ప్రాంతాలకే 4వవిడత కురూ.11.06కోట్లు చేయూతద్వారా లబ్ధి చేకూరిందన్నారు. నాలుగు విడతలకు గాను రూ.44.23కోట్లు లబ్ధి చేకూరిందన్నారు.మున్సిపల్‌చైర్మన్ నీలమేఘం,వైస్‌చైర్మన్‌లుబాలన్,వెంకటరత్నం,ప్రజాప్రతినిధులు,వైసీపీశ్రేణులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలకు దరఖాస్తు చేసుకోండి

కేవీబీ పురం, మార్చి 15 ప్రభాతవార్త:

మండలంలోని కేజీవీబీపాఠశాలలో 6వతరగతి, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాలప్రిన్సిపాల్ సుకన్యఓ ప్రకటనలో తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో విద్యార్థులు చేరడానికి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 11 తేదీ లోపు దర ఖాస్తులు చేసు కోవాలని కోరారు. బడి మానేసిన పిల్లలు, అనాథలు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీదారిద్రరేఖకుదిగువన జీవిస్తున్న బాలికలకు మాత్రమే పాఠశాలలో ప్రవేశానికి అర్హులని ఆమె తెలిపారు.

ఆధునిక జీవనశైలి పై యువతకు అవగాహన

తిరుపతి హెల్త్, మార్చి 15, ప్రభాతవార్త



యువతసమాజంలో అధునాతన జీవనశైలికి అలవాటు పడుతున్న నేపథ్యంలో యువత మ ద్యం, మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసలవు తున్నారని ప్రోగ్రాం అధికారిని డా.నీరజ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందమైన భవిష్యత్తును అంధకారం చేసుకుం టున్నారని ఈ సమస్య నుంచి వారిని బయ టకు తీసుకురావాలంటే సరైనచికిత్సతో పాటు కౌన్సెలింగ్ అత్యంత అవసం మని తెలిపారు. సామాజికసమస్య నియంత్రణకు, ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా బాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భుభా పద్మనాభం రెడ్డి, గ్రామస్తులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

హత్య జరిగి ఐదేళ్లయినా హంతకులెవరో తేల్చరా..?

టిడిపి నేత చిన్నబాబు సూటి ప్రశ్న

తిరుపతి హెల్త్, మార్చి 15, ప్రభాతవార్త

ఐదేళ్ల క్రితం లోక్ సభ, శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న సయంలో వైకాపా అధినేత నేటి సిఎంజగన్మోహన్ రెడ్డికి స్వయానాబాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు హంతకులను శిక్షించలేదని టిడిపి నేత వట్టికుంట శంకర్ నారాయణ (చినబాబు) నేటి వైకాపా పాలక ప్రభుత్వాన్నిప్రశ్నించారు.తిరుపతిలో ఆయనమాట్లాడుతూ ఇటువంటి హంత కుల పార్టీకి మరో అవకాశం ఇవ్వద్దని ఓటర్లను అభ్యర్థించారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

రేణిగుంట, మార్చి 15 ప్రభాతవార్త:

మండలపరిధిలోని అన్నసంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు తమ సిబ్బందితో ప్రధానోపాధ్యాయురాలు సునీత గౌడ్, రవికుమార్, శీనుపాఠశాల బోధన బోధనేతర సమక్షంలో విద్యార్థులకు పరీక్షప్యాడ్లు,పెన్నలు,పెన్సిళ్లు,జామెంట్రీబాక్సులు అందజేశారు.

అంబేడ్కర్ భవనానికి స్థలం కేటాయించండి

రేణిగుంట, మార్చి 15 ప్రభాతవార్త:

రేణిగుంట పాతచెక్‌పోస్టుసమీపంలోకరకంబాడి లెక్కదాఖలుసర్వే నెం. 453/6లో ప్రభుత్వభూమిలో అంబేడ్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలని దళిత ఐక్యవేదికసంఘం తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. సుమారు వెయ్యి కుటుం బాలు ఆ ప్రాంతంలో ఉన

రోడ్ల నిర్మాణంలో తిరుపతి రికార్డు కెక్కింది

డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి కార్పొరేషన్, మార్చి 15 ప్రభాతవార్త : అభివృద్ధిలో భాగంగా తిరుపతి నగరంలో వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రీ లెఫ్టుల విషయంలో దేశంలోనే తిరుపతి రికార్డు నెలకొల్పిందని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, వైసిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమనఅభినయ్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో శుక్రవారం తిరుపతి మున్సి పల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అధితి సింగ్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు కేతం జానకి, కోటేశ్వరమ్మ, పుల్లూరు అమరనాథ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమనఅభినయ్‌రెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణపురం జంక్షన్ నుండి తిరుమల బైపాస్ రోడ్డు వరకు 1 కోటి 64 లక్షలతో త్రాగునీటి పైప్ లైన్, మురుగునీటి కాలువలు, సిసి రోడ్డును, అదే విధంగా సత్యనారాయణ పురం సర్కిల్ నుండి జీవకోన అంబేద్కర్ విగ్రహం వరకు మరో సిసి రోడ్డును నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా నవోదయ కాలనీ నందు 53 లక్షల తో ప్రయోగాత్మకంగా పరం పేవర్స్ రోడ్డును ప్రారంభించడం జరిగిందని, ఈ రోడ్డు పై వర్షంనీరు కూడా నిల్వ వుండకుండా భూమిలోకి ఇంకిపోవడం జరుగు తుందన్నారు. తిరుపతి నగరంలో ఇప్పటికే 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 8 ప్రీ లెఫ్టులు, 10 స్లిప్ వే రోడ్లును నిర్మించడం జరిగిందని, రహదారుల నిర్మాణా లతో తిరుపతి నగరం రోజు రోజుకి అభివృద్ధి వైపుకు దూసుకెళుతున్నదని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటిమేయర్, తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోటూరి ఆంజనే యులు, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమలిక మోహన్, మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈఈలు అన్నారెడ్డి విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, నాయకులు తలారి రాజేంద్ర, పాముల కాంట్రాక్టర్లు అప్పాను సురేంద్రనాథ్ రెడ్డి,సనత్ కుమార్ పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

తిరుపతి క్రీడ, మార్చి 15, ప్రభాతవార్త : జాతీయ స్థాయిలో ఈ ఏడాది జనవరి 8న జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ ఫలితాలలో తిరుపతి విశ్వం విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారు. విశ్వం విద్యాసంస్థ అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ 237 మంది విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సైనిక్ స్కూల్ ఫలితాల్లో అర్హత సాధించారని వీరిలో 6వ తరగతి 300 మార్కులకు 275 మార్కులతో ఆరాధ్య, 9వతరగతి విభాగంలో400 మార్కులకు 352 మార్కులతో శశాంక్, 336 మార్కులతో లోచన్‌లు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వీరితో పాటు రిషిత, నితీష్ రెడ్డి, వెనిష్ రెడ్డి, పద్మిని రెడ్డి, ఆర్యన్ రెడ్డి, జయ సూర్య, సాయికుమార్, సాకేత్, లిశ్వంత్, భరత్, అయాన్, మహిదర్, రసగ్న, దీక్షిత్, సుధంశ్, లిఖిత,గంగా జైదీప్,సాత్విక్,హరిచరణ్,పూజ, ట్వింకిల్ తదితరులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులతో అత్యుత్తమ మార్కులు సాధించడంతో పాటు గణితంలో 150/150, ఇంటెలిజెన్స్ టెస్ట్‌లో 50/50 మార్కులు విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు సాధించారని విద్యాసంస్థల అధినేత డా.ఎన్. విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల్ని అభినందించారు.

ఆరోగ్యశ్రీతో పేదలకు భారీ స్వాంతన : రోజా

నగరి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం కింద రాష్ట్రంలోనే కాకుండా హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలో కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో ఉచితంగా వైద్యం చేసుకునే అవకాశాన్ని కల్పించారని మంత్రి ఆర్కె రోజా తెలిపారు. నగరి నియోక వర్గంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 64 మందికి మంజూరైన 45 లక్షల 74 వేల రూపాయిలను పంపిణీ చేసిన ఆమె మాట్లాడుతూ లక్షలాది మంది పేదలకు ఆరోగ్యశ్రీ ఒక వరంలా పనిచే స్తోందన్నారు. తరువాత నగరి, పుత్తూరు మున్సిపాలిటీలు, నగరి,పుత్తూరు, నింద్ర, వడమాలపేట, విజయపురం మండలాలలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు అందచేశారు.

పేదల స్వంతింటి కలను సాకారం చేసిన ఘనత జగనన్నదే

తుడ చైర్మెన్ మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, మార్చి 15 ప్రభాతవార్త: పేదల స్వంతింటికలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డిదే అని తుడచైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మకంగా 'నవ రత్నాలు-పేదలందరికి ఇళ్లు'పథకం అమలవుతుందన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో పండగ వాతావరణంలో మండల పరిధిలోని 11,711మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన పంపిణీ చేసారు. అనంతరం మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 30లక్షలమందికి పైగా పేద కుటుంబాలకు పక్కా నివాసాలను వైఎస్సార్ సిపి ప్రభుత్వం కల్పించిన విషయాన్ని గుర్తు చేసారు. తిరుపతిరూరల్ మండలం పరిధిలోని 11,711 మంది లబ్దిదారులకు బ్రాహ్మణపట్టు, కొత్తూరు, దుర్గసముద్రం, కొటాల, ఐతేపల్లి, తొండవాడ, సంజీవరాయ పురం, నెన్నూరు, సీతారామపురం, చిందేపల్లిలో ఇంటిస్థలాలు కేటాయించారని తెలిపారు. ఈకార్య క్రమంలో ఎంపిపి యశోధ, వైస్‌ఎంపిపి విడుదలమాధవరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలులు పాల్గొన్నారు.

గణనాధుని సన్నిధిలో ఏపీ హైకోర్టు జడ్జి

కాణిపాకం, మార్చి 15 ప్రభాతవార్త: ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ బివిఎల్ఎన్.చక్రవర్తి శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధివినాయకస్వామి వారిని దర్శించుకున్నారు.ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి,అర్చకులుఆలయమర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు.వేదపండితులుఆశీర్వచనం చేసి స్వామి వారిశేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.వారి వెంట చిత్తూరు ఆర్డీఓచిన్నెయ్య, డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, కోదండ పాణి,టెంపుల్‌ఇన్‌స్పెక్టర్‌లు రమేష్, విఘ్నేష్,తదితరులు పాల్గొన్నారు.

శక్తిస్వరూపిణికి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 15 ప్రభాతవార్త : శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శక్తిస్వరూపిణికి రాహుకాలాభిషేకం జరిగింది. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంక రణగా వించారు. రాహు కాలసమయంలో దంపతుల సమక్షంలో జరిగిన అభిషేకం భక్తుల ను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదానశిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరుకు చెందిన సిఎస్. నవీన్‌కుమార్ ఆయన మిత్రులు కూరగాయలు అన్నదానానికి విరాళంగాఅందించారు. ఆలయ ఛైర్మన్‌నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్త మండలి సభ్యులు వసతులు సమకూర్చారు.

విచ్చలవిడిగా బెల్టుషాపులు....పట్టించుకోని అధికారులు

దొరవారిసత్రం మార్చి 15 ప్రభాతవార్త ; ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించాలన్న ధృడ సంకల్పంతోపనిచేస్తుంటే దొరవారిసత్రం మండలంలో ఎస్‌ఈబి -పోలీసు అధికా రులపర్యవేక్షణలోపం,నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లుపడు తున్నాయి, ఈక్రమంలో మండలంలోని ఆనేపూడి, శ్రీధనమల్లి, కల్లూరు, తొగరాముడి, మీజూరు,ఉచ్చూరు, వెదురుపట్టు, వేణుంబాక తదితర గ్రామాల్లో కొంతమంది అక్రమార్కులు బెల్టుషాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్న సంబంధిత ఎస్‌ఈబి- పోలీసు అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామీణ మహిళలు బహి రంగంగా ఆరోపణలున్నాయి. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించడంవల్ల యువత ఎక్కువగా మద్యానికి బానిసౌతున్నారని ప్రజలువాపోతున్నారు. గ్రామాల్లో బెల్టుషా పులను నిర్మిలించాలని మహిళలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపిన అధికారులు పట్టించుకొన్న దాఖలాలు మాత్రం కనిపించలేదన్నారు. బెల్టు షాపుల్లో ఎఆర్‌పి ధరలకన్నా ఒక బాటిల్‌పై 10నుండి20 రూపాయల వరకు అదనంగా మందుబాబుల నుండి వసూళ్ళు చేస్తున్నట్లు మందు బాబులు ఆరోపిస్తు న్నారు. అధికారులు గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని మహళలు కోరుతున్నారు.

తీవ్రస్థాయికి చేరిన వైసిపి వర్గ పోరు

రాంకుమార్‌రెడ్డిపై వ్యతిరేకత

వెంకటగిరి టౌన్ మార్చి 15 ప్రభాత వార్త: వెంకటగిరి వైసిపిలో వర్గపోరు తీవ్రస్థాయి చేరుకోవడంతో పాటు వైసిపి కన్వీనర్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిపై సొంత పార్టీ నాయకులే తీవ్ర వ్యతి రేకతతో శుక్రవారం వైసిపి నియోజకవర్గ సీనియర్ కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలోవెంకటగిరినుంచి ఎంపిపిలు,జెడ్‌పిటిసి లు,ఎంపిటిసిలు సర్పంచ్‌లు అధిక సంఖ్యలో రేణిగుంట విమానశ్రయం చేరుకుని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పై ఫిర్యాదుతో పాటు అతనే అభ్యర్థి అయితే తాము వేరేపార్టీలోకి వెళతాయని చెప్పడంతో ఈ విషయాన్ని పార్టీపెద్దలతో చర్చించి చెబుతామని హామీ ఇవ్వడంతో వారు వెనుతిరిగారు. పెద్దిరెడ్డిని కలిసనవారిలో పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న, ఎంపిపి కుమ్మరిగుంట ప్రసన్న, కోఆప్షన్ సయ్యద్, బాలాయపల్లి నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ భాస్కర్ రావు, గోపిరెడ్డి, ని వెంకటగిరి రూరల్ నేతలు టి. శివారెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

ఊంజల్ సేవలో తరించిన పద్మావతీదేవి అమ్మవారు

నారాయణవనం, మార్చి 15 ప్రభాతవార్త :నారాయణ వనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పా లతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అధిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

మా ఆరోగ్యం మా బాధ్యత

రేణిగుంట, మార్చి 15 ప్రభాతవార్త: స్థానిక అమరరాజా ప్రాంగణంలో కంపెనీ ఉద్యోగులు కార్మికులు శుక్రవారం మా ఆరోగ్యం మాబాధ్యత అంటూ వెల్నెస్ రన్‌లో భాగంగా మినీ రన్ నిర్వ హించారు. సంస్థ అభివృద్ధి పథంలో పురోగమించాలంటే సంస్థలో పని చేస్తున్న వారి ఆరోగ్య భద్రత ముఖ్యమని సంస్థ ఉన్నత ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగులు భద్రత పట్ల శ్రద్ధ వహించి ధూమపానం, మద్యపానం లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఒత్తిడి లేని జీవితమే ఆరోగ్య సోపానం అన్నారు. హెచ్‌ఎస్‌సీహెడ్ డా. సురేష్, హెచ్‌ఆర్ ఏవీపీ శేఖర్, సీనియర్ జనరల్ మేనేజర్‌ఆంధ్రాజయకుమార్, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ నళినికు మార్,అమర రాజాఇండస్ట్రీయల్‌సర్వీసెస్‌జనరల్ మేనేజర్ లోకా రామనాయుడు ముఖ్య అతిథులుగా జెండా ఊపి కార్యక్రమాన్ని పంపించగా 500 మంది ఉద్యోగులు రన్‌లో పాల్గొన్నారు. రన్‌లో పాల్గొన్న వారందరికి ప్రోత్సాహంగా పతకాలు పంపిణీ చేశారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ.కరుణకుమార్

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణకుమార్ పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఆవ రణలో శనివారం జిల్లాలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై విలేకరుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రంతో పాటు 13మండల న్యాయ సేవ అధికార సంస్థల ఆధ్వర్యంలో 37 బెంచ్‌ల ద్వారా జాతీయ లోక్‌అదాలత్‌లు నిర్వహించడం జరుగు తుంద న్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమరావు ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 37 బెంచ్‌ల ద్వారా 1,500 కేసులను రాజీ చేయడానికి గుర్తించడం జరిగిందని, ముందస్తుగానే ప్రీలోక్ అదాలత్ బెంచ్‌ల ద్వారా మధ్య వర్తిత్వం జరిపి 400 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో శని వారం నిర్వహించే జాతీయలోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు,న్యాయ వాదులు, రెవెన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు, చిట్‌ఫండ్ కంపెనీలు, బీమా సంస్థల ప్రతినిధులు, కక్షిదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో వుండేలా సహకరించాలని కోరారు.

టిడ్కో ఇళ్ళకు ఘనంగా గృహప్రవేశాలు

- లబ్దిదారులకు ఇంటి పట్టాలు, తాళాలు పంపిణీ

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: చిత్తూరు నగర పాలకసంస్థ పరిధిలో పూనేపల్లి వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ళ సముదాయాల్లోని గృహాలకు శుక్రవారం మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యుటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డిలు గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించారు. మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యుటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు లబ్దిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ అముద, కమీషనర్ డాక్టర్ జె.అరుణలు లబ్దిదారులకు ఇంటి పట్టాలు, ఇంటి తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ అముద మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో నిర్మించిన టిడ్కో ఇళ్ళను లబ్దిదారులు సద్వినియోగం చేసు కోవాలన్నారు.కార్యక్రమంలో టిడ్కో ఇఇ వెంకటముని, సిఎంఎం గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పిఇఎస్ ఆస్పత్రిలో అరుదైన ప్లాస్టిక్ సర్జరీ

- పిఇఎస్ మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య

కుప్పం, మార్చి 15 ప్రభాతవార్త : కుప్పం పిఇఎస్ ఆస్పత్రిలో ఓ వ్యక్తికి అరుదైన ప్లాస్టిక్ సర్జరీని విజయ వంతంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య పేర్కొన్నారు. శుక్రవారం పిఇఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజస్థాన్‌కు చెందిన గిగారా ం అనే వ్యక్తి తమిళనాడులోని గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తుండగా గ్రానైట్ కట్టర్ కాలికి తగిలి తీవ్రంగా గాయపడ్డాడన్నారు. అత్య వసర చికిత్స కోసం అతన్ని పిఇఎస్‌కు తీసుకువచ్చారన్నారు. కుడికాలి పాద ం పూర్తిగా దెబ్బతినడంతో వ్యక్తికిప్లాస్టిక్ సర్జరీ చేసినట్లు తెలిపారు. డా॥ ప్రమోద్, డా॥ హరిణిలు దాదాపు ఆరు గంటలపాటు పాటు శ్రమించి శస్త్ర చికిత్సను విజయవంతంగా చేపట్టారన్నారు. చనిపోయిన కండను తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేయడం జరిగిందని ఇప్పుడు గిగారాం ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. పిఇ ఎస్‌లో అత్యంత ఆధునాతన రీతిలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలను తక్కువ ధరలకు అందిస్తున్నట్లు మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా గిగారాం పిఇఎస్ యాజమాన్యం, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపాడు.

ఎన్నికల్లో పార్టీకోసం పనిచేయండి

-కేంద్రమంత్రి కైలాష్‌చౌదరి

తిరుపతి,మార్చి 15ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో కూటమి తరపున పోటీచేసే అభ్యర్థుల గెలుపుకోసం పార్టీలో అందరూ సైనికుల్లా పనిచేయాలని కేంద్రమంత్రి కైలాష్‌చౌదరి నిర్దేశం చేశారు. తిరుమల పర్యటన ముగించుకుని శుక్రవారం మద్యాహ్నం తిరుపతికి చేరుకున్న ఆయనకు తిరుపతి జిల్లా బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, చంద్రప్ప, జల్లిమధుసూదన్, మల్లకుప్పంశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, రవిప్రసాద్, ప్రభాకర్‌నా యుడు, జగదీశ్వర్‌నాయుడు తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు. గజమాల వేసి, దుశ్శాలువతో సన్మానించారు.

జగనన్న హౌసింగ్ స్కీమ్ ఒక మోసం

గాలి భానుప్రకాశ్

పుత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త : జగనన్న గృహ నిర్మాణ పథకం ఒక మోసమని తెలుగుదేశం పార్టీ నగరి నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ ఆరోపించారు. పేదలకు ఇంటి నిర్మాణానికి కేవలం ఒక సెంటు భూమి కేటాయించి ఆ ఇళ్లు కూడా పూర్తి చేయకపోవడం వల్ల లబ్దిదారులు అప్పుల్లో కూరుకుపోయారని తెలిపారు. శుక్రవారం మునిసి పాలిటీలోని 13వ వార్డు పరిధిలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అయిదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో 90 శాతం పూర్తయిన టిడ్కో ఇళ్ల వద్ద ఇప్పటికీ మౌలిక వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం వుందన్నారు. టిడిపి హయాంలోనిర్మించినరోడ్లు,ఎల్‌ఇడి వీధిదీపాలు తప్ప మరే ఇతర అభివృద్ధి జరగలేదన్నారు. నందిమంగళం, అమరంకండ్రిగ దళితవాడల్లో అడుగడుగునా ప్రజలుభానుప్రకాశ్‌కుమంగళహారతులతోఘన స్వాగతం పలికారు. కార్యక్రమం లో యూనిట్ ఇన్‌ఛార్జ్ బాబునాయుడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేలు, నాయకులు మురగన్, సెల్వరాజ్, నాగూరు, చిన్నబ్బ, మణి, మునివేలు, విజయ్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు గైర్హాజరైన వారు నేడు హాజరు

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా జిల్లాలో ఈ నెల 13 నుండి శుక్రవారం వరకు జరిగిన శిక్షణ కార్యక్రమాలకు గైర్హాజరైన వారు శని వారం జరిగే శిక్షణకు విధిగా హాజరు కావాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో చిత్తూరులోని జడ్పీ సమావేశభవనం, పివికెఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణకు గైర్హాజరు కాని వారు శనివారం నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.

నగరికి మరో అభ్యర్థి అయితే సహకరిస్తాం

వడమాలపేట జడ్పిటిసి మురళీధర్ రెడ్డి

తిరుపతి హెల్త్, మార్చి 15, ప్రభాతవార్త : నగరి వైకాపా అభ్యర్థిగా ఆర్కె రోజా కాకుండా వేరొకరిని ఎవరినైనా సిఎం జగ న్మోహన్‌రెడ్డి నిర్ణయిస్తే అతని గెలుపుకోసం తాము సహకరిస్తామని వడమాలపేట జడ్పిటిసి మురళీధర్‌రెడ్డి వాఖ్యానించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం మీడియాతో సహచర వైసిపి నేతలతో కలిసి మురళీధర్ మాట్లాడుతూ రోజా ఆమె అన్నదమ్ములతో కలిసి నగరి, పుత్తూరు చుట్టుపక్కల ప్రాంతాలను దోచేసిందని తీవ్ర విమర్శలు చేశారు. అనంతరం రోజా వద్దు జగనన్న ముద్దు అనే ప్లకార్డు లతో నిరసన వ్యక్తం చేశారు.

పక్కాగా ఎన్నికల నిర్వహణ

- షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎలక్షన్ కమీషన్ పరిధిలో విధులు

- జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు

చిత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త: సాధారణ ఎన్నికలు-2024 ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల కానుండ టంతో ఎన్నికల ప్రక్రియ పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాల్సి వుంటుందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివా సులు స్పష్టం చేశారు. చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పోలింగ్ అధికారులశిక్షణాశిబిరానికి హాజరైజాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వర్తించే సమ యంలో అధికారులు, సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదన్నారు. ఎన్ని కల శిక్షణకు సంబంధించి ఎన్నికల మాన్యువల్ అత్యంత ప్రధానమైనదని, ఎన్నికల మాన్యువల్‌ను పూర్తి స్థాయిలో అర్థం చేసుకొని విధులు నిర్వర్తించా లన్నారు. రానున్న శిక్షణ శిబిరంలో పోస్టల్ బ్యాలెట్ ఇస్తారని, జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకొని ఎన్నికల ప్రక్రియలో పాల్గొని అధికారులు ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌ఓల వద్ద డ్రాప్ బాక్స్‌ల్లో వేయవచ్చునని, ఇతరజిల్లాలకు చెందిన వారు ఆయా ఆర్‌ఓల పరిధిలో ఓటు హక్కును వినియో గించుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బిసీ సంక్షేమ అధికారి రబ్బానీ భాషా, ఎపిడి చిన్న రెడ్డన్న, మాస్టర్ ఆఫ్ ట్రైనీస్, తదితరులు పాల్గొన్నారు.

వేదనాదంతో దద్దరిల్లిన శివయ్యసన్నిధి

శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆల యంలో ఏకాంతసందర్భంగా ప్రత్యేకంగా వేదపఠనాన్ని ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో వేద సభను నిర్వహించటం ఆనవాయితీ. అయితే ఈ సారి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలో కూడా నిర్వహించాలని ఆలయాధికారులను కోరారు.ఈ మేరకుఇఓ నాగేశ్వరరావు దక్షిణ భారత దేశం లోని వేదపండితులను ఆహ్వానించారు.108 మంది వేదపండితులతో వేదఝురిని ఆలయంలో నిర్వహించారు. గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా వేదపండి తులు అధర్వణ, కృష్ణ, కృష్ణ యజుర్వేదం, రేగ్వేదంను పఠించారు.ఈ కార్యక్రమాలతో ఆలయంలోనూ, పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో వేద పఠనంతో దద్దరిల్లింది. వేదపఠనం తరువాత ఆలయంలో అభిషేకాల